Grams : " PRAKASM BNK " Ph: 08592 -232667 , 233726

**THE PRAKASAM DISTRICT COOPERATIVE CENTRAL BANK LTD., NO. J. 551**

( Post Box No. 38) Central Office: GOVERNOR ROAD, ONGOLE -523001 , (A.P.)

Email : ceo_pksm@apcob.org

స్టేషనరీ/ క్యాలెండర్స్/ఫైల్ నెం. 17/ 2021 తేది.01.12.2021

## <u>టెండర్ షెడ్యూలు</u>

**విషయము:-** ది పి.డి.సి.సి బ్యాంకు లి., ఒంగోలు - 2022 నూతన సంవత్సరపు క్యాలెండర్ తయారుపరచుట గురించి.

**సూచిక:-** 1. బ్యాంకు చైర్ పర్సన్ గారి నోటు ఉత్తర్వులు తేది. 26.11.2021

*****

ది ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ చైర్ పర్సన్ గారి ఉత్తర్వులు తేది. 26.11.2021 మేరకు నూతన సంవత్సరము 2022 పంచాంగముతో కూడి, బ్యాంకు అభివృద్ధి విధానములతో కూడిన 15,000 క్యాలెండరులు ముద్రించి సరఫరా చేయుటకు ఈ క్రింది విధి విధానములతో కూడిన సీల్డ్ కవరులో కొటేషన్స్ కోరటమైనది. కొటేషన్‌దారులు ఈ దిగువ తెలియపరచిన విధముగా క్యాలెండర్ ముద్రించి సరఫరా చేయవలెను.

<u>**షరతులు:-**</u>

1. డమ్మి 1/2 సైజు 130 జి.యస్.యం ఆర్ట్ పేపరు.
2. డి.టి.పి మరియు మల్టికలర్ డిజైన్ ప్రింటింగ్ 6 పేపర్లు కలిగి రెండు వైపుల ప్రింటింగుతో
3. ఇనుపరేకు రిమ్మింగ్‌తో 2022 సంవత్సరము క్యాలెండర్ ప్రింటు చేసి తేది. 25.12.2021 లోపల సరఫరా చేయవలెను. క్యాలెండర్ మధ్యలో పంచ్ హోల్ ఉండవలెను.
4. పూర్తిగా సప్లయ్ చేసిన దరిమిలా మాత్రమే మీకు చెల్లించవలసిన మొత్తమును బ్యాంకు వారు డ్రాఫ్టుల ద్వారా కాని లేదా మా బ్యాంకులో మీకు ఖాతా ఉంటే మీ ఖాతాకు జమచేయుట ద్వారా చెల్లించబడును. ఎటువంటి అడ్వాన్సులు ఇవ్వబడవు.

Scanned with CamScanner

5. కొటేషనుదారులు ఆఫీసు పనిచేయు వేళలయందు వచ్చి నమూనాలను చూపి, కావలసిన వివరములు సెక్షన్ లోని అధికారులను లేదా ఇతర ఉన్నతాధికారులను అడిగి తెలుసుకొనవచ్చును. specifications ఖచ్చితంగా కొటేషన్‌దారులు పాటించవలసి ఉన్నది. లేనిచో సంబందిత బిల్లును నిలిపివేయుబడునని తెలియుచేయడమైనది.

6. ప్రింటింగ్ ప్రూఫ్ సంబంధిత సెక్షన్ లో చూపించి సవరణలు, నమూనా చూపించిన క్యాలెండర్స్ తెలుసుకొని ఆమోదము పొందిన దరిమిలా మాత్రమే ప్రింట్ చేయవలెను.

7. సీల్డు వేసిన కొటేషన్లు తేది.07.12.2021 సా.5 గం.,ల లోపు బ్యాంకు ప్రధాన కార్యాలయమునకు చేరే విధముగా పంపవలయును. తదుపరి వచ్చు కొటేషన్లు ఎట్టి పరిస్థితులలో స్వీకరించబడువు.

8. కొటేషన్లు స్వీకరించుటకు గానీ, తిరస్కరించుటకు గానీ మరియు కావలిసిన అయిటముల సంఖ్య తగ్గించుటకు గానీ లేదా పెంచుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

9. బిల్లు మొత్తములో 2% టి.డి.యస్ క్రింద మినహాయించబడును.

10. బిల్లు regular G.S.T number తో ఇవ్వవలెను.

S. Satyavathy

ముఖ్యకార్యనిర్వహణాధికారి

Scanned with CamScanner